జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 11 అక్టోబర్ 2024



## ఆడపడుచులతో ఆడిపాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలో కోలాటంతో సందడి


పెరిక.సింగారం గ్రామంలో 52 అడుగుల సద్దుల బతుకమ్మ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి



## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో

# లొసుగులు?



లొసుగులు బయటికి రాకుండా డబ్బులు పంపకాలు జరిపేది ఎవరు...?

అవినీతిని అరికట్టేందుకు ముడుపులా..?

అడ్డా చెప్పి మరి డబ్బులు పంపకాలు.

గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో ఏమి జరుగుతుంది..?



# సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాలను బలోపేతం చేయాలి...

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు: మాచర్ల భారతి

పెనుబల్లి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని కార్యకర్తలకు సిపిఎం రాష్ట్ర కమిటీ మాచర్ల భారతి పిలుపునిచ్చారు. సిపిఎం పెనుబల్లి మండల కమిటీ సమావేశం గురువారం వియం బంజర చలమాల సూర్యనారాయణ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ కూలీ యువజన విద్యార్థి సంఘాలను బలోపేతం చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయి అన్నారు. పెనుబల్లి మండలంలో పోడు సాగు చేసుకుంటున్న పేదలైన గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ పేర్కొన్నారు. మండలంలోని బ్రహ్మలకుంట లంకపల్లి పార్థసారధిపురం భవన పాలెం, గ్రామాల్లో గిరిజనేతర పేదలు పోడు సాగు చేస్తున్నారని ప్రభుత్వం వారికి పట్టాలు అందే వరకు పోరాడుతామన్నారు. గిరిజన లు




సాగు చేసుకుంటున్న భూములకు బ్యాంకు రుణాలు నీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పేదల గృహాలను కూల్చడం సరికాదని చెరువుల ప్రభుత్వ భూముల నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి నిర్మించిన పెద్ద పెద్ద భవనాలను కూల్చి పేదలకు ప్రత్యామ్నాయ శాశ్వితవసతి పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండి సత్యం, రాజినేని మంగమ్మ, గుడిమెట్ల బాబు తదితరలు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రధానోపాధ్యాయుడు.

## సస్పెండ్ అయిన అదే పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వడం విడ్డూరం.

## తల్లి చిన్న కర్మకు మిడ్ డే వర్కర్స్ తోటి పాఠశాలలో వంటలు.




సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి. : సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రధానోపాధ్యాయుడు, తన తల్లి చిన్న కర్మకు మిడ్ డే వర్కర్స్ తోటి, దసరా సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో వంట చేసిన సంఘటన సత్తుపల్లిలో యుపిఎస్ స్కూల్లో చోటుచేసుకుంది. తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని పాఠశాలలో వంట చేయటం పై అధికారులను కనీసం చెప్పకుండా ఇష్ట రాజ్యాంగ వంటలు చేసి ఇంటికి పట్టుకెళ్ళటం పెద్ద విచిత్రంగా ఉంది. సమాజానికి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు సమాజంలో విమర్శించుకునే విధంగా తయారవ్వటం వివిధ సంఘాలు, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే ఉపాధ్యాయుడు గతంలో కూడా ఎవరి పర్మిషన్ లేకుండా పిల్లలను విహారయాత్రగా తీసుకెళ్లి నప్పుడు జిల్లా అధికార యంత్రం సస్పెండ్ చేశారు. పైన తన తీరు మార్చుకోకుండా పై అధికారుల పలుకుబడితో, అదే పాఠశాలలో విధులకు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఏమాత్రం అధికారులు లెక్కచేయకుండా ఇష్టా రాజ్యాంగ ప్రవర్తిస్తున్నాడు.

ఎం ఈ ఓ వివరణ...నక్కా రాజేశ్వరరావు.

ఎట్టి పరిస్థితిలోనూ పర్మిషన్ తీసుకోలేదని, ఈ విషయంపై షోకాజ్ నోటీసు పంపానని, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# సద్దుల బతుకమ్మతో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

### ప్రకృతిని పూజించే పవిత్రమైన పండుగ బతుకమ్మ.

కారేపల్లి,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం,ప్రకృతి పండుగైన చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు సింగరేణి మండలంలో గురువారం ఘనంగా జరిగాయి.తొమ్మిదవ రోజు సాయంత్రం అట్టహాసంగా,ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలంతా కలిసి మెలిసి ఆడి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు .తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ,పాడుతూ మహిళలు సంబరంగా నిర్వహించుకున్న సద్దుల బతుకమ్మ రోజు తీరొక్క పూలతో,అత్యంత భక్తి శ్రద్దలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు.కాగా సద్దుల బతుకమ్మకు ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మలను నిమజ్జన ప్రదేశంలో లైట్లను ఏర్పాటు చేసి, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై రాజారాం,సీఐ.తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.



# జార్జ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే ....మట్టా



సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి.: పట్టణంలోని ఎన్.టి.ఆర్ కాలనీ కి చెందిన నల్లగట్ల జార్జి అనారోగ్యంతో ఉండటంతో, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకొని, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వ్యాధులు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని, ధైర్యమే సగం రోగాన్ని నివారిస్తుందని అన్నారు. ఆరోగ్యంపై పలు సూచనలను సూచించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, అలవాల కరుణాకర్, తోట సుజలా రాణి,రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి. : నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ట్రాన్స్ కో ఏ.ఈ శరత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 నుండి 11:30 వరకు 33 కె.వి గౌరి గూడెం ఫీడర్, మరమ్మత్తులు ఉన్నందువలన, సదాశివుని పాలెం 33/11 సబ్ స్టేషన్ పరిధిలో గల నారాయణపురం, తుంబురు, సిద్దారం గ్రామం గౌరి గూడెం, కొత్తూరు, రేజర్ల శ్రీ సర్వరాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. వినియోగ దారులు సహకరించగలరని ఆయన కోరారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన నంబూరి మోహన్ రావు..



తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్): అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆర్యవైశ్య సంఘం తల్లాడ మండల అధ్యక్షులు నంబూరి మోహన్ రావు అన్నారు. కోట మైసమ్మ తల్లి తల్లాడ ఆలయంలో దేవి శరన్నవరాత్రి సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్, అనుమోల కృష్ణారావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, కోటగిరి ప్రవీణ్, భూమా శ్రీనివాసరావు,మిట్టపల్లి కృష్ణ,పసుమర్తి కృష్ణారావు, దేవాలయం చైర్మన్ లగడపాటి నెహ్రూ పాల్గొన్నారు.


# దుర్గా దేవి అలంకారంలో అమ్మ వారు.



కారేపల్లి , అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారు భక్తులకి దుర్గాదేవి రూపంలో దర్శనం ఇచ్చారు. సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో శివాలయం భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపంలో నాగసాయి శర్మ ఆధ్వర్యంలో చిన్ని శ్రీనివాసరావు లక్ష్మీ కుమారి దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## జీళ్ళచేర్వు లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.

### ప్రకృతిని పూజించే పవిత్రమైన పండుగ బతుకమ్మ.



పాలేరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం,ప్రకృతి పండుగైన చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు పాలేరు నియోజకవర్గంలోని పలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి.తొమ్మిదవ రోజు సాయంత్రం అట్టహాసంగా,ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలంతా కలిసి మెలిసి ఆడి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు .తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ,పాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకున్న సద్దుల బతుకమ్మ రోజు తీరొక్క పూలతో,అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాల్లో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు.కాగా సద్దుల బతుకమ్మకు ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మలను నిమజ్జన ప్రదేశంలో లైట్లను ఏర్పాటు చేసి, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్.ఐ.నాగరాజు ,సీఐ.కె.సంజీవ్ రావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

### వద్దే లక్ష్మయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



పాలేరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి: పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం ఆరేగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన వద్దే లక్ష్మయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# జాతరకు పటిష్టంగా పోలీస్ బందోబస్తు.

**నిర్దేశిత ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలి.**

**అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు.**

కారేపల్లి , అక్టోబర్ 10, ప్రజాజ్యోతి: సింగరెన్ని మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి జాతరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని సింగరేణి సిఐ,బి. తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్సై రాజారాం తో కలిసి సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఈ నెల 12 వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్లింపు చేపట్టామన్నారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్లే సాధారణ ప్రజల వాహనాలు రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి క్రాస్ గాంధీనగర్ , సీతారాంపురం లలితాపురం మీదుగా వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లే వాహనదారులు లలితాపురం, గాంధీనగర్, సీతారాంపురం, కారేపల్లి క్రాస్, కామేపల్లి, రఘునాథపాలెం, మీదుగా ఖమ్మం వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ సహకారించాలని అన్నారు. వాహనదారులకు కేటాయించబడిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు రూ 1000లు జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు, వాహనదారులకు కారేపల్లి పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ఆకతాయిలా ఆగడాలను నివారించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపుతున్నామన్నారు. సుమారు 150 మందితో జాతరలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు.కారేపల్లి, ఇల్లందు మీదుగా శ్రీ కోట మైసమ్మ తల్లి




జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఏ.. బ్లాక్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలి. గాదెపాడు, గాంధీనగర్ సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు నుంచి లలితాపురం, ఓపెన్ కాస్ట్ రోడ్డు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.

పార్కింగ్ బ్లాక్ ...ఆటోల పార్కింగ్ కోసం బి బ్లాక్ పార్కింగ్ ను కేటాయించడం జరిగింది. ఆటోలు బి బ్లాక్ లో మాత్రమే పార్కింగ్ చేయాలి.

పార్కింగ్ సి బ్లాక్ ,,,సి బ్లాక్ పార్కింగ్ స్థలం ద్విచక్ర వాహనాలకు కేటాయించబడింది.

తిరుగు ప్రయాణం.... ఏ బ్లాక్, బి బ్లాక్ పార్కింగ్ వాహనాల తిరుగు ప్రయాణంలో సోలార్ ప్లాంట్ యొక్క మెయిన్ గేట్ వద్ద ఉంటుంది. అదేవిధంగా సోలార్ ప్లాంట్ నుండి భాగ్యనగర్ తండా వరకు రోడ్డును డివైడర్ గా ఏర్పాటు చేశాము. డివైడర్ను దాటి వెళ్లిన వాహనాలపై జరిమానా విధించబడుతుందని తెలిపారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా.





సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి.: తెలంగాణ అత్యంత ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ ఉత్సవాలను పట్టణంలోని జేవియర్ కాలేజీలో ఐకెపి,ఐసిడిఎస్, డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె బతుకమ్మ పాటలు, పాడుతూ, ఆడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకమైన పండుగని, ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు అందరూ ఒక గ్రూప్ గా ఏర్పడి, బతుకమ్మను పేర్చి పండగ చేసుకోవటం, రాబోయే తరానికి మన సాంప్రదాయాలను అందించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఆరోగ్యంగా, అష్టైశ్వర్యాలతో, తులతూగాలని అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, ఐకెపి ఎపిఎం సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు, డ్వాక్రా మేడం రత్నకుమారి, వివో గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, లతోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,గాదే చెన్నారావు, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ, గఫర్ చారి వినుకొండ కృష్ణ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి .: మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలోని వల్లపూడి వీధిలో నాగేంద్రరావు, రామారావు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజులు దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి వివిధ అవతారాల్లో అలంకరించి, బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పద్ధతిలో కోలాటాలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించినారు. మన ఆచార, వ్యవహారాలు, పండుగల విశిష్టత యువతరానికి తెలియజేయాలని లక్ష్యంతో, ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామినేని లక్ష్మీ, నీరుకొండ రమ్య, వల్లపూడి వైదేహి,



గుడిపూడి అరుణకుమారి, పర్వత నేని ప్రసన్న, నాగులవంచ సౌభాగ్యవతి,కొమ్ముగిరి శిరీష, మహమ్మద్ సుమీజా, వంట్ల సుజాత, బాజినేని రమ్య, హేమా భాగ్యలక్ష్మి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# గోదాముల్లో వివిధ హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు మేనేజర్లు గా ప్రమోషన్.



నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



పాలేరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి: ఖమ్మం,నల్గొండ జిల్లాలో గిడ్డంగుల సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగులకు 13 మందికి మేనేజర్లుగా ప్రమోషన్ వచ్చింది..ఈసందర్భంగా వారిని గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అభినందించి వారికి రఘునాథపాలెం గోదాముల వద్ద ప్రమోషన్ పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మీరు మీ స్థానం లో పని చేశారు,ఇప్పుడు బాధ్యతా యుతమైన పదవిలోకి వచ్చారని ఎక్కడ పని చేసినా ఉద్యోగానికి న్యాయం చేయాలన్నారు.సంస్థకి లాభాలు తీసుకురావడమే కాకుండా రైతులకు ఉపయోగ పడే విధంగా గోదాములను ఉంచాలని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నల్లగొండ , వీరమల్లు,ఖమ్మం మేనేజర్ సుందర్ లాల్, పాల్వంచ మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులతో ఆడిపాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి



తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతూ మహిళలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలు వారిలో నూతన ఉత్సవాన్ని నింపడమే కాకుండా అంతా ఒకచోట చేరి ఉత్సవాల నిర్వహించుకోవడం ద్వారా స్నేహ సౌగంధాలు వెల్లవిరుస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండల పరిధిలోని పెరిగసింగారం గ్రామంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం కూసుమంచిమండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో పెరిక సింగారం గ్రామంలో 52 అడుగుల సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొని మహిళలతో కోలాటం వేసి మహిళలు నూతన ఉత్సాహం నింపారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలంగాణ సాంస్కృతిక వరుసత్వని భవిష్యత్తు తరాలకు అందించేలా బతుకమ్మ వేడుకలు జరుపుతున్న అక్క చెల్లెలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పాలేరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి.





రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి

సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్

రైతులకు పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు

రైతులు లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు








పాలేరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి : రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెట్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రుల సమక్షంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి. హరినాథ బాబు, ఉపాధ్యక్షులుగా నియమితులైన వి. నరేందర్ రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిబద్దత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.

గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగు నీరు, సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని, తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగు నీరు అందించామని అన్నారు. కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని, రైతులు మరింత లాభం పొందుతారని మంత్రి తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలు వైపులా జాతీయ రహదారి వచ్చాయని, అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలని అన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఖమ్మం మార్కెట్ కు వచ్చే ఓవర్ లోడ్ ను మద్దులపల్లి మార్కెట్ గ్రహిస్తుందని అన్నారు. మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3 నెలలో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని అన్నారు. 6 నెలల సమయంలో 4 గ్యారెంటీ అమలు చేశామని అన్నారు. 27 రోజులో సుమారు 18 వేల కోట్ల రుణాలు 24 లక్షల మంది రైతులకు మాఫీ చేశామని అన్నారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలు షెడ్యూల్ ప్రకారం చెల్లిస్తే పెండింగ్ రుణమాఫీ నిధులు సైతం ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యార్థుల కోసం 25 ఎకరాలలో సమీకృత గురుకులాల నిర్మాణం చేస్తున్నామని, శుక్రవారం మొదటి విడత సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నెలాఖరు నాటికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి , ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల సహాయం అందిస్తామని అన్నారు.చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేక సార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించు కోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు.పేదలకు అండగా ఉండే అంశంలో ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, త్వరలోనే ధరణిని రద్దుచేసి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో లొసుగులు?





సత్తుపల్లి అక్టోబర్10 ప్రజా జ్యోతి.: కేంద్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం కోట్లు బడ్జెట్ వెచ్చించి రహదారులను ఏర్పాటు చేస్తుంటే... ఆ రహదారులను క్వాలిటీ తక్కువ తో కాంట్రాక్టర్లు దగ్గర పనిచేసే గుమ్మస్తాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నాసిరకం పనులకు, నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ఇది ఎక్కడో కాదు సత్తుపల్లి సమీపంలోనే, అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని నెల, నెల ముడుపులు అందిస్తూ అవినీతిని కప్పిపుచ్చేందుకు... పట్టణ శివారులోని ఓ దేవాలయం అడ్డాను ఏర్పాటు చేసుకొని, తనకు అనుకూలమైన వ్యక్తులకు ఫోన్ చేసి, వ్యక్తులను బట్టి 1500, 2000, 3000, 5000 వేల వరకు కవర్లో పెట్టి ముడుపులు అందిస్తూ, అవినీతిని కప్పిపుచ్చుతున్నాడు. ప్రశ్నించే వారిని సైతం తాను బుట్టలో వేసుకొని, దినదిన అభివృద్ధికి తానే బాటలు వేసుకుంటున్నాడు. ఈ ఘటన ఇప్పటినుండి కాదు కొన్ని సంవత్సరాల నుంచి తన ఇష్టారాజ్యంగా, తనకు అనుకూలమైన వాళ్లకు ముడుపులు ఇస్తున్నాడు. తన యజమానికి ఎంత చెబుతున్నాడో తెలియదు కానీ, ఇతను మాత్రం దర్జాగా పంచుతున్నాడు.. ఇదేమిటని ప్రశ్నిస్తే సంతోషం కోసం పంచుతున్నాను అని సమాధానం... సదరు వ్యక్తి గ్రీన్ఫీల్డ్ హైవే పంట ఉన్న పంట పొలాల రైతుల పేర్లు చెప్పి, భవనాల ఓనర్ల పేర్లు చెప్పి మరింత మొత్తంలో కాజేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే గ్రీన్ ఫీల్డ్ హైవేకి అవసరమైన మట్టి తోలకాలలో కూడా ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా, స్థానిక అంతర్గత రోడ్లను నాశనం చేస్తు తనకు కావాల్సిన పనులను చక్కబెట్టుకుంటున్నాడు. గుత్తే దారునుకి గుమస్తాగా పనిచేసే ఇతగాడు దక్కిన కాడికి తప్పుడు లెక్కలతో తన బుట్ట నింపుకుంటున్నాడని ప్రచారం జోరుగా సాగుతుంది. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని నేషనల్ అధికారులు స్పందించి అవినీతితో కట్టిన కట్టడాలు ఎక్కువ రోజులు ఉండవు, కనీసం మంచి క్వాలిటీ తో నిర్మాణాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అనేకమంది కోరుతున్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం

# అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



భూపాలపల్లి : కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనలు మేరకు దేవస్థానం అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ నివేదికలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదిలో భక్తులు వ్యర్ధాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికలు నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్ధాలు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుద్ధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం, యాత్రికుల సౌకర్య కేంద్రం త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి వద్దన భక్తులు బట్టలు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన గదులు ఏర్పాటుతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులబ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం మార్మోగేలా మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధముగా అవగాహన కొరకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాసిస్త్యాన్ని కాపాడేందుకు భక్తులు దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే తెలియ చేయు హోర్డింగ్స్ ఏర్పాటుతో మహిళలను, పురుషులను పరిశీలించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు గుర్తించడానికి అనువుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శాశ్వత మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. రానున్న జనవరి మాసం వరకు 100 గదుల సత్రం పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రైన్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదం ద్వారా ఫర్నీచర్ కొనుగోలు చేయకున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్, ఆర్ ఓ ప్లాంటు, బయో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. కాళేశ్వరం వచ్చే భక్తులు ఎక్కడి నుండైనా రూములు బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తేవాలని దేవస్థానం ఈ ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ దిలీప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, దేవస్థానం ఈ ఓ మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవ ఆఫర్లు

హైదరాబాద్ : చలనచిత్ర రంగంలో విశిష్ట నటులుగా వెలుగొందుతున్న మరియు రాజకీయ రంగంలో హిందూపురం ఎమ్మెల్యేగా రాణిస్తున్న నందమూరి బాలకృష్ణ ఈరోజు వారాహి సిల్క్స్ షోరూం ను జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, హైదరాబాద్ వద్ద అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాహి సిల్క్స్ అటు సాంప్రదాయ వస్త్రాలకు ఇటు ఫ్యాషన్ వస్త్రాలకు వారధిగా నిలుస్తుంది అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారాహి సిల్క్స్ ప్రచార కర్త అయిన వర్తమాన సినీ నటి మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.. తమ వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ఖాతాదారులకు అమూల్యమైన ఆఫర్లను మరియు కానుకలను ప్రవేశ పెడుతున్నామని దసరా మరియు దీపావళి పండుగలు వివాహాది వేడుకలకు కుటుంబం అంతటికి కావలసిన వస్త్రాలను కొనుగోలు చేసి అద్వితీయమైన ఆఫర్లను అందుకోవలసినదిగా నిర్వాహకులు వారు అభ్యర్థించారు. తమ షోరూం నందు అన్ని రకాల వేడుకలకు కావలసిన పట్టు చీరలు దగ్గర నుంచి కాటన్ చీరలు వరకు, సంప్రదాయ వస్త్రాల నుండి ఫ్యాషన్ వస్త్రాలు వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. మా ఖాతాదారులకు నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తామని వారు చెప్పారు. వారాహి సిల్క్స్ ప్రారంభం సందర్భంగా బంగారు కానుకలు రూ.1,00.000/- కొనుగోలు పైన 2 గ్రాముల బంగారు నాణెం, రూ.50,000/- కొనుగోలు పైన 1 గ్రాము బంగారు నాణెం మరియు రూ.25,000/- కొనుగోలు పైన అర గ్రాము బంగారు నాణెం అందిస్తున్నారు. అలాగే ప్రతి యాభై వేలు రుపాయలు పైబడిన కొనుగోలు పైన ఒక లక్కీ కూపన్ అందచేసి, లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసి వరుసగా రూ.5 లక్షలు, రూ.3 లక్షలు మరియు రూ.2 లక్షలు విలువైన అన్ కట్ డైమండ్ నెక్లెస్ లను ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా అందచేస్తామని చెప్పారు. ఈ ఆఫర్లు షోరూం ప్రారంభమైన అక్టోబర్ 10వ తేదీ నుండి అక్టోబర్ 30 వరకు మాత్రమే అమలులో ఉంటాయని, అందరు ఈ సువర్ణ అవకాశాలను వినియోగించు కోవలసినదిగా కోరుతున్నారు.

## మంత్రి కొండా సురేఖకు సమన్లు జారీ

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖకు కోర్టు సమన్లు జారీ చేసింది. నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ దావా పిటిషన్ లో మంత్రి కొండ సురేఖకు సమన్లు జారీ అయ్యాయి. ఈనెల 23వ తేదీన వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ ను కోర్టు ఆదేశించింది. గురువారం నాడు నాగార్జున పిటిషన్ లో రెండో సాక్షి వెంకటేశ్వర వాంగ్మూలం పూర్తి చేసారు. నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్ట్ తదుపరి విచారణ ఈనెల 23 కు వాయిదా వేసింది.

## మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో లక్ష్మారెడ్డి

హైదరాబాద్ : హైటెక్స్ లో జరిగిన నలమాద పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని.. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కేవిఎల్ఆర్ ప్రార్థించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, వెంకటేష్ గౌడ్, ధన్ రాజ్ గౌడ్ సహా పలువురు నేతలు నివాళులర్పించారు.

## పోలీస్ స్టేషన్లోనే మహిళా పోలీసుకు రక్షణ కరువు

మెదక్ : ఎస్సై వేధిస్తున్నాడంటూ పోలీస్ స్టేషన్లోనే మహిళా ఏఎస్సై ఆత్మహత్యయత్నం చేసింది. మెదక్ - చిలిప్చేడ్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఎస్సై యాదగిరి వేధిస్తున్నా రంటూ ఏఎస్సై సుధారాణి ఆవేదన వ్యక్తం చేసింది. విధులు సక్రమం గా నిర్వహిస్తున్నా విధులకు హాజరు కానట్లు కానిస్టేబుల్స్ తో అబ్సెంట్లు వేయిస్తున్నట్లు తెలిపింది. కావాలని ఎస్సై యాదగిరి కక్షపూరితంగా దుర్భాషలడుతూ తనను మానసికంగా వేధిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను చికిత్స కోసం జోగిపేట ఆసుపత్రికి తరలించారు.